17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

20 బుధవారం, మార్చి 2024 పేజీలు: 08

## బుల్లెట్ బైకుల చోరీ ముఠా అరెస్ట్

-రూ.8లక్షల ఖరీదైన 6 బైకులను సీజ్ చేసిన పోలీసులు...



2 లో

నేటి నుండి ఉమ్మడి జిల్లాలో

## భువనేశ్వరి టూర్

రాయచోటి, బద్వేల్ నియోజకవర్గాలలో పర్యటన

### బాధితులకు చెక్కుల పంపిణీ



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: నేటి నుండి మూడు రోజులపాటు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఉమ్మడి జిల్లాలో పర్యటించ నున్నారు. నిజం గెలవాలి కార్య క్రమంలో భాగంగా 20వ తేదీన రాయచోటి నియోజక వర్గం లోని గాలివీడు మండలం ఎగువ గొట్టి వీడులో బాధిత కుటుంబాన్ని పరామర్శించి చెక్కులు పంపిణీ చేయ నున్నారు. అలాగే మధ్యాహ్నం రాయచోటి పట్టణం రాజుల కాలనీలో బాధిత కుటుం బాన్ని పరామర్శించ నున్నారు. 21వ తేదీన సాయంత్రం పోరుమా మిళ్ల చేరుకోనీ, పోరుమా మిళ్ల మండలం కొత్తవీధి, బలిజ కోట, చెన్నంపల్లి బాధిత కుటుం బాలను పరామ ర్శించి బద్వేల్ కు చేరుకొని, 22వ తేదీన బద్వేల్ పట్టణం లోని గుంత పల్లి, లింగారెడ్డి పల్లి, కలస పాడు మండలం లోని బ్రాహ్మణ పల్లి, తెల్ల పాడు గ్రామాల్లో పర్యటించి ,బాధిత కుటుం బాలను పరా మర్శించి చెక్కుల పంపిణి చేయనున్నారు. కావున పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు కోరారు.

## టికెట్ బాబాయ్ కా..! అబ్బాయి కా..!

-జమ్మలమడుగులో ఉమ్మడి అభ్యర్థి ఎవరు?

-నాన్చుడు ధోరణితో క్యాడర్ లో అయోమయం

-ప్రచారంలో ముందున్న వైకాపా అభ్యర్థి

-అభ్యర్థి ప్రకటనపై వేచి చూస్తున్నా శ్రేణులు



ఆ నియోజకవర్గంలో టికెట్ బాబాయి కా లేక అబ్బాయి కా అంటూ జోరుగా ప్రజలు చర్చించుకుంటు న్నారు. నిన్న మొన్నటి వరకు టికెట్ తనకే అంటూ ధీమా వ్యక్తం చేస్తూ దూసుకు వెళ్తున్న అబ్బాయికి మూడు పార్టీల పొత్తు ఇబ్బందిగా మారింది. పొత్తులో భాగంగా ఈ నియోజకవర్గంలో బాబాయి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తుండడంతో వైసిపి అభ్యర్థిని ఢీకొట్టే ప్రత్యర్థి బాబాయా లేక అబ్బాయా అంటూ జోరుగా చర్చించుకుంటున్నారు. మరి ఆ నియోజకవర్గంలో అదే అనుకుంటున్నారా, వైయస్ జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులకు ఆనుకునే ఉన్న జమ్మలమడుగు నియోజకవర్గం.



2 లో

## మదనపల్లి గడ్డ ఎవరి అడ్డా



●మైనార్టీల పోరు లో విజయం ఎవరి వైపు ●జిల్లా కేంద్రం అంశం టిడిపికి కలిసొచ్చేనా? ●మొదటిసారి పోటీలో వైకాపా అభ్యర్థి ●టిడిపి నుండి బరిలో మాజీ ఎమ్మెల్యే ●హోరాహోరీ తప్పదంటున్న విశ్లేషకులు ●గెలుపు పై ఎవరి ధీమా వారిదే



2 లో

“ అన్నమయ్య జిల్లాలో అతి పెద్ద నగరంగా పేరుపొంది, జిల్లా కేంద్రానికి అన్ని అర్హతలు ఉన్న ప్రస్తుతం ఆ అదృష్టానికి నోచుకోని మదనపల్లిలో సార్వత్రిక ఎన్నికల వేడి జోరు అందుకుంది. వైసీపీ తరపున ప్రస్తుత ఎమ్మెల్యేలను తప్పించి నిషార్ అహ్మద్ కు అధిష్టానం టికెట్ కేటాయించగా, ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష రంగంలోకి దిగారు. ఇద్దరు మైనారిటీ వర్గానికి చెందినవారు కావడం తో ఈసారి మదనపల్లిలో అసలైన ఎన్నికల మజా కనిపిస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ”

మొదటిపేజీ తరువాయి

# మదనపల్లి గడ్డ ఎవరి అడ్డా

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలో అతి పెద్ద నగరం మదనపల్లి. రాజకీయంగా కూడా మదనపల్లి నియోజకవర్గానికి ప్రత్యేకత ఉంది. ఈ నగరం అన్ని వర్గాల వారిని, అన్ని కులాల వారిని, అన్ని పార్టీల వారిని అక్కున చేర్చుకున్న నగరంగా పేరుపొందింది. ఇక్కడ మైనార్టీ వర్గాలకు, రెడ్డి సామాజిక వర్గాలకు, ఇతర సామాజిక వర్గాలు కూడా ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఉంది. అయితే రానున్న ఎన్నికల్లో మాత్రం అధికార ప్రతిపక్షాలు ఇద్దరు మైనార్టీ వర్గం నాయకులనే వరిలోకి దించడంతో ఈసారి పోరు రసవత్తరంగా మారే అవకాశం మెండుగా ఉంది. గత ఎన్నికల్లో ఇక్కడ వైఎస్ఆర్సిపి అభ్యర్థి నవాజ్ భాష ఘన విజయం సాధించి అసెంబ్లీలోకి అడుగుపెట్టగా, ఈసారి మాత్రం ఆయనను కాదని వైఎస్ఆర్సిపి అధిష్టానం నిషార్ అహ్మద్ రంగంలో దించింది. అలాగే టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష పోటీ చేయనున్నారు. మరి ఇరు అభ్యర్థుల బలాబలాలు సమానంగానే ఉన్న ఎన్నికల సమయానికి పరిస్థితి ఎలా ఉంటుందోనని పలువురు మదనపల్లి వాసులు చర్చించుకుంటున్నారు. ప్రచారంలోనూ ఇద్దరు జోరుగా ప్రజల్లోకి వెళ్తుండడంతో మరి మైనార్టీల మధ్య పోరులో ఎవరు విజేత అవుతారో అని ప్రజల ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు.

### జిల్లా కేంద్రం అంశం కలిసొచ్చేనా?

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు టిడిపి అధికారంలోకి వస్తే మదనపల్లి ని జిల్లా కేంద్రం గా ప్రకటిస్తాం అని హామీ ఇవ్వడంతో, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న జిల్లా కేంద్రం అంశం ఉమ్మడి అభ్యర్థికి కలిసి వచ్చే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మూడు పార్టీల్లో ఉమ్మడిగా పరస్పర సహకారం అందించుకుంటే విజయ అవకాశాలు మెండుగా ఉంటాయని, అలాగే గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం, పరిచయాలు, టిడిపి జనసేన బిజెపి నాయకుల సపోర్టుతో ఉమ్మడి అభ్యర్థి తప్పనిసరిగా విజయం సాధిస్తారని, మదనపల్లి ప్రజల ఆకాంక్ష అయిన జిల్లా కేంద్రం అంశం ఎన్నికల్లో టిడిపికి కలిసి వస్తుందని టిడిపి నాయకులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు.

### వైసీపీలో పెద్దిరెడ్డి కుటుంబం హవా

మదనపల్లిలో వైసీపీ అభ్యర్థి ఎవరైనా పెద్దిరెడ్డి కుటుంబం హవా ఎక్కువగా ఉంటుందని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి ప్రత్యేక దృష్టితో అన్నమయ్య జిల్లాలో ప్రతి నియోజకవర్గాన్ని పర్యవేక్షిస్తూ ఉండడంతో, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మదనపల్లి నియోజకవర్గంలో కూడా వారి హవా ఎక్కువ ఉంటుందని, కాబట్టి వైకాపా అభ్యర్థి విజయానికి డోకా లేదని, వైయస్ జగన్, పెద్దిరెడ్డి కుటుంబం, సంక్షేమ పథకాలు తమను గెలిపిస్తాయని, మరోసారి మదనపల్లిలో వైసీపీ జెండా ఎగురుతుందని వైసిపి నాయకులు దీమా వ్యక్తం చేస్తున్నారు.

### అందరికీ అవకాశం మదనపల్లి నియోజకవర్గం

మదనపల్లి నియోజకవర్గం అందరికీ అవకాశం కల్పిస్తుందని గత గణాంకాలు తెలియజేస్తున్నాయి. 2019లో వైఎస్ఆర్సిపి తరపున నవాజ్ భాష, 2014లో వైఎస్ఆర్సిపి తరపున దేశాయ్ తిప్పారెడ్డి, 2009లో కాంగ్రెస్ తరపున ప్రస్తుత టిడిపి అభ్యర్థి షాజహాన్ బాషా, 2004లో టిడిపి తరపున దొమ్మలపాటి రమేష్ ఇలా అందరికీ అవకాశం కల్పించిన చరిత్ర మదనపల్లి నియోజకవర్గానికి ఉంది. మరి గత రెండు ఎన్నికల్లో వరుసగా విజయం సాధించిన వైఎస్ఆర్సిపి మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తుందా లేక గత చరిత్రను పునరావృతం చేస్తూ టిడిపి అభ్యర్థి విజయం సాధిస్తారో వేచి చూడాలి. ఏది ఏమైనా ఈసారి మదనపల్లిలో మాత్రం ఎన్నికల వేడి బాగానే కనిపిస్తుంది.

# షాజహాన్ బాషా అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారు

### - బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు దుర్గప్రసాద్



మదనపల్లె,మేజర్న్యూస్:టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాని రాజంపేట పార్లమెంట్ టిడిపి బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్ (ముంబై దుర్గా) కలిసి దుస్సాలువ,పుష్పగుచ్చంతో సన్మానించారు. మంగళ వారం స్థానిక ఉమ్మడి పార్టీల అభ్యర్థి అయిన షాజహాన్ బాషా నివాసం వద్ద బెస్త సాధికార కమిటీ సభ్యులతో వెళ్లి కలిశారు.త్వరలో జరిగే శాసన సభ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.బెస్త సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు అందిస్తుం దన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బెస్త కులస్తులు వెంకటేష్, భాస్కర్, మల్లయ్య, రమణ, మల్లికార్జున, భరత్, జయ కుమార్, అశోక్, వెంకట నారాయణలు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా సుగవాసి ప్రసాద్ బాబు



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ రాయుడు కుమారుడు టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయ కులు సుగవాసి ప్రసాద్ బాబు ని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా నియమిస్తూ మంగళవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అచ్చం నాయుడు గారు ఉత్తర్వులు జారీ చేశారు.తెలుగుదేశం పార్టీ పుట్టి నప్పటి నుండి నేటి వరకు రాయచోటి నియోజవర్గంలో టిడిపి అభ్యర్థుల విజయంతో పాటు జడ్పిటిసి,ఎంపిటిసి, సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి నిరంతరం కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తున్న సుగవాసి ప్రసాద్ బాబు గారు రాబోయే ఎన్నికల్లో మరింత పటిష్టంగా పనిచేసి టిడిపి అభ్యర్థి విజయానికి పాటుపడాలన్న లక్ష్యంతో పార్టీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించారు.ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ తనపై ఉన్న నమ్మకంతో టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శిగా నియమించేందుకు సహకరించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబు రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి,రాజంపేట పార్లమెంట్, రాయచోటి నియోజకవర్గంతో పాటు జిల్లా స్థాయి,నియోజకవర్గ స్థాయి నేతలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో గ్రామస్థాయి నుండి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడమే కాకుండా రాజంపేట పార్లమెంట్,రాయచోటి నియోజవర్గ టిడిపి అభ్యర్థుల విజయానికి తన వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు.

మొదటిపేజీ తరువాయి

# టికెట్ బాబాయ్ కా?అబ్బాయి కా?

కడప జిల్లా బ్యూరో, మేజర్న్యూస్: రాజకీయాలలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఒక్కోసారి అంతు పట్టదు. ఇలాగే కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలో ప్రస్తుత పరిస్థితి తయారయింది. గతంలో హేమాహేమీలు ప్రాతినిధ్యం వహించిన ఈ నియోజకవర్గంలో గత ఎన్నికలలో వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా సుధీర్ రెడ్డి పోటీ చేసి విజయం సాధించారు. ఈసారి కూడా వైసీపీ తరపున ఆయనే పోటీ చేస్తున్నారు. మరి ఆయనకు దీటుగా జమ్మలమడుగులో ఉమ్మడి అభ్యర్థిగా ఎవరు నిలబడతారా అని ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి యాక్టివ్ గా తిరుగుతూ జమ్మలమడుగు నియోజకవర్గంలో తెలుగుదేశానికి మంచి ఊపు తీసుకొచ్చారు. అది ఎంతలా అంటే హోరాహోరీ పోరు జరిగితే తప్పనిసరిగా విజయం సాధించేలా పరిస్థితులు మార్చివేశారు. అయితే టిడిపి జనసేన పొత్తుతోపాటు ఇప్పుడు బిజెపి కూడా కలిసి రావడంతో అసలు చిక్కు ఇక్కడే ఏర్పడింది. జమ్మలమడుగు నియోజకవర్గంలో బలమైన నేతగా ఉన్న మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి బిజెపి పార్టీలో ఉండడం, బిజెపి టికెట్ పై జమ్మలమడుగు నుండి పొత్తుల్లో భాగంగా పోటీ చేస్తున్నారంటూ వార్తలు రావడంతో ఇప్పుడు జమ్మలమడుగు టికెట్ బాబాయ్ అబ్బాయి మధ్య దోబూచులాడుతుంది. ఇద్దరు ఒకే కుటుంబాలు కావడం, టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి, బిజెపి నేత ఆదినారాయణ రెడ్డి సొంత అన్న కొడుకు కావడం తో ఎవరు ఏ పార్టీపై పోటీ చేస్తారో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. త్వరగా పొత్తుల్లో భాగంగా సీట్ల పంపిణీ తేల్చాల్సిన పార్టీల అధినేతలు నాన్చుడు ధోరణిలో వెళ్తుండడంతో క్యాడర్లో కూడా అయోమయం నెలకొంది. ఎవరు పోటీ చేసిన ఇరు పార్టీల కేడర్ తో పాటు జనసేన కేడర్ కూడా కలిసి వచ్చే అవకాశం ఉండడంతో తప్పనిసరిగా విజయం సాధించేందుకు పక్కా ప్రణాళికలు ముందుగానే సిద్ధం చేసుకున్నారు. అయితే ఏ పార్టీ తరపున ఎవరు బరిలోకి దిగుతారో తెలియని పరిస్థితి ఏర్పడడంతో అటు ఇరుపార్టీల నాయకుల తో పాటు సామాన్య ప్రజలకు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మొత్తానికి ఉమ్మడి అభ్యర్థి టికెట్ అబ్బాయికి వచ్చినా బాబాయి సహకరించవలసిందే. బాబాయ్ కి వచ్చిన అబ్బాయికి సహకరించవలసిందే. మరి ఇద్దరూ కలిసి ఎవరి పోటీ చేస్తారో ఎవరు సహకరిస్తారో అతి త్వరలోనే తేలనుంది. ఎవరు పోటీ చేసినా జమ్మలమడుగు పోరు మాత్రం రసవత్తరంగా మారే అవకాశం ఉంది.

# అబద్ధాల హామీలతో వైఎస్ జగన్ పరిపాలన

## -నిరుద్యోగులను నట్టేయడం వచ్చిన వైయస్ జగన్

## -టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

జమ్మలమడుగు మేజర్న్యూస్: అబద్ధాల హామీలతో వైఎస్ జగన్ పరి పాలన కొనసాగించారని టిడిపి భూపేష్ రెడ్డి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు మంగళవారం జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి చౌడమ్మ దేవాల యంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. భూపేష్ రెడ్డి సమక్షంలో పల్లా సత్య నారాయణ, సంతోష్, సరోజ, సత్య సాయి, గంజికుంట ఆంజ నేయులు, తది తరులు పార్టీలో చేరడం జరిగింది. భూపేష్ రెడ్డి సమక్షంలో అభిమాని పుట్టినరోజు జరుపుకున్నారు.ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కరెంటు చార్జీలు, బస్ చార్జీలు, ఇంటి పన్ను పెంచి పేద మధ్యతరగతి వారిని మోసం చేశారన్నారు. నిరుద్యోగులను మోసం చేశారన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్మిస్తా అబద్ధపు హామీ చేశారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆ మోసపూరితనం వైఎస్ జగన్ కి దక్కింది అన్నారు ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎమ్మెల్సీ శివనాత్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,



దేవగుడి యూత్,జనసేన పార్టీ నేత నాగార్జున, మోహన్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, వెంకటరామిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, బాల్ రెడ్డి, ధనుంజయ, పాండులు, గురు శంకర్, జయరాం రెడ్డి, బాల పుల్లారెడ్డి, చెన్నయ్య, ఇమ్మానియేల్, సుభాన్, రమణ ఎక్స్ ఎంపీటీసీ, మా భాష, లక్ష్మీ మునిస్వామి, సుబ్బరాజా, చంద్రశేఖర్ రెడ్డి, తులసి దాసు, మధుసూదన్ రెడ్డి, బాబా మోదీన్, వెంకట కొండయ్య, చిన్న చౌడయ్య, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ గా కాలేషా...



ములకలచెరువు, మేజర్న్యూస్: ములకల చెరువు మండల యువ జన సమాఖ్య కన్వీనర్ గా కాలేషా ఎంపికై నట్లు మంగళవారం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్ విలేక రులకు తెలిపారు. ఈసంద ర్భంగా కాలేషా మాట్లాడుతూ సీపీఐ మండల నాయకుల సమక్షంలో నన్ను ఎంపిక చేశారని, నామీద వారు ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయ కుండా, విద్యా ర్థులు, యువజనుల కోసం నిష్పక్షపాతంగా పనిచేస్తానని నన్ను ఎంపిక చేసిన జిల్లా సమితికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

# నాయకులు,ప్రముఖులను కలుస్తూ బిజీబిజీగా షాజహాన్ బాషా

– మదనపల్లెలో టిడిపికి పూర్వవైభవం ఖాయమంటున్న శ్రేణులు



మదనపల్లె,మేజర్‌న్యూస్ : మదనపల్లె టిడిపి,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థి షాజహాన్ బాషా సుడిగాలి పర్యటన చేస్తున్నారు.మంగళవారం మదనపల్లె పట్టణం మరియు నియోజకవర్గంలో పలువురు నాయకులను, ప్రముఖులను కలుసుకోవడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.దీంతో నియోజక వర్గంలో టిడిపికి నూతన జవసత్వాలు వచ్చాయని పార్టీ శ్రేణులు పేర్కొంటు న్నాయి. ఇందులో భాగంగా తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు షాజహాన్ భాష నంది వాటర్ మణిని మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలవడం జరిగింది.మదనపల్లి పట్టణం నీరుగట్టు వారిపల్లి నందు వైసీపీ నాయకులు బండి మనోహర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజు సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే చీకిలబైలు సర్పంచ్ ప్రభాకర్,మదనపల్లి పట్టణం సత్సంగ్ ఫౌండేషన్ అధ్యక్షులు ముంతాజ్ అలీని మర్యాద పూర్వకంగా అయన నివాసం నందు కలిశారు.అదేవిధంగా తెలుగుదేశం నాయకులు శ్రీరామినేని జయ రామ నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి మద్దతును మదనపల్లి నియోజక వర్గ అభ్యర్థి షాజహాన్ బాషా కోరడం జరిగింది.మదనపల్లి మండలం చిప్పిలి నందు కురువంక పంచాయతీ సర్పంచ్ పసుపులేటి చలపతిని మర్యాద పూర్వకంగా అయన నివాసంలో కలిశారు షాజహాన్ బాషా.కాగా టిడిపి నాయకులు పెరవల్లి నవీన్,నిరంజన్ (నాని) టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాషాను మర్యాద పూర్వకంగా వారి ఇంటి వద్ద కలసి దుస్సాలువ పుష్పగుచ్ఛంతో సన్మానించారు.అలాగే ఈ ఎన్నికల్లో మంచి మెజార్టీ అందించే విధంగా పనిచేస్తామని పేర్కొన్నారు.అలాగే వలసపల్లి సర్పంచ్ సరస్వతమ్మ మృతికి నివాళులు అర్పించడంతోపాటు ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని షాజహాన్ బాషా ప్రార్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు షంషీర్,నాగూర్ వలి, పఠాన్ ఖాదర్ ఖాన్, జంగాల వెంకటరమణ,నాదెళ్ల శివ,కత్తి లక్ష్మన్న,నవీన్ చౌదరి లు పాల్గొన్నారు.

# అన్నమాచార్యలో ఈఈఈ విభాగంలో వర్క్ షాప్



రాజంపేట మేజర్‌న్యూస్ :అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగంలో మూడురోజులపాటు వర్క్ షాప్ మంగళవారం ప్రారంభమైంది. ఇంట్ర డక్షన్ టు ఐఓటీ అండ్ ఎంబెడెడ్ సిస్టమ్స్ అను పేరిట ప్రారంభమైన ఈ వర్క్ షాప్ కు డాక్టర్ కెబిసి గణేష్ , సిఈఓ, ఫౌండర్, ప్రింటి త్రీడీ టెక్నాలజీస్ వారు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ట్రాఫిక్ సిగ్నల్ సిస్టమ్స్, టోల్ గేటు బ్లూ టూత్ కంట్రోల్ రోబోట్స్, స్పీడ్ కంట్రోల్ ఆఫ్ రోబోట్స్ అను అంశాలపై బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, కార్యక్రమ కో-ఆర్డినేటర్లు డాక్టర్ కె ధనుంజయబాబు, పి సురేష్ బాబు, ఎల్ బయారెడ్డి, టి అరుణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కడప స్టీల్ ప్లాంట్ కాంగ్రెస్ తోనే సాధ్యం

– డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్‌న్యూస్: కడప స్టీల్ ప్లాంట్ కాంగ్రెస్ తోనే సాధ్యమని, దీంతో అనేకమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాయలసీమలో ప్రత్యేకించి కడప జిల్లాలో నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న సత్సంకల్పంతో విభజన చట్టంలో 13వ షెడ్యూల్ ప్రకారం విభజన జరిగిన 6 నెలల లోపు కడప జిల్లాలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందన్నారు. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింటే ఈపాటికి జిల్లాలో ఉక్కు కర్మాగారం నిర్మించబడి ఉండేదన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలించబడి ఉండేదని తులసిరెడ్డి అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడంతో జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం కాలేదన్నారు. జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి అన్ని హంగులు ఉన్నా యన్నారు. బిజెపి, ప్రాంతీయ పార్టీలకు చిత్తశుద్ధి లేని కారణంగా స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి నోచుకోలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే జిల్లాలో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందన్నారు. హస్తం గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్సై ఎస్ కే యం హుస్సేన్



సుండుపల్లి మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను సుండుపల్లి మండలంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ పరీక్ష కేంద్రాన్ని,అలాగే జీకే రాచ పల్లి పరీక్ష కేంద్రాన్ని, అలాగే రాయవరం పరీక్షా కేంద్రాన్ని ఎస్సై ఎస్ కే యం హుస్సేన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీసు సిబ్బందిని నియమించమని, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఆకతాయిలు అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై కేసులు నమోదు చేస్తామని, పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థిని విద్యార్థులు పూర్తిగా సహకరించాలని, ఎస్ ఐ ఎస్ కె ఎం హుస్సేన్ తెలిపారు.

## బొలెరో వాహనం ఢీకొని యువకునికి తీవ్రగాయాలు..

ములకల చెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండలం బురకాయల కోట సెంట్రల్ స్కూల్ సమీపంలో మంగళవారం ఉదయం బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొని బలకవారిపల్లికి చెందిన సుదర్శన్ రెడ్డి కుమారుడు ఎం జశ్వంత్ రెడ్డి (19) తీవ్రంగా గాయ పడ్డాడు. స్థానికులు గమనించి ములకల చెరువు పోలీసులకు సమాచారం అందజే యడం తో ఎస్ఐ తిప్పేస్వామి ఘటన స్థలం వద్దకు చేరుకొని క్షతగాత్రుని చికిత్స నిమిత్తం 108 వాహనం లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తర



లించారు.పరిస్థితి విషమించినట్లు బాధితున్ని తిరుపతి ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడి తాత చౌరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

# విజయమే లక్ష్యంగా నాయకులతో కస్తూరి భేటీ



పెనగలూరు ,మేజర్‌న్యూస్: పెనగలూరు మండల పరిధిలోని నారాయణ నెల్లూరు, సిద్దవరం, సింగనమల ,కొత్తపల్లి పలు పంచాయతీలలోని టిడిపి సీనియర్ నాయకులతో మంగళవారం. నాడు రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు కస్తూరి విశ్వనాథం నాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి శాయ శక్తుల కృషి చేయాలని,పార్టీ నాయకులకు కార్యకర్తలకు టిడిపి సీనియర్ నేతలకు పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత ఉన్నందున విజ్ఞానంతో ఓటు వేయండి అంటూ తొలి ప్రాధాన్య ఓటు టిడిపికి వేయాలని, సైకోగా మారిన జగన్ నుంచి నవ్యాంధ్ర ను కాపాడుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని సందేశం అందిస్తూ,యువత ఉద్యోగులు ఉపాధ్యాయులు విజ్ఞానంతో ఓటు వేసి తెలుగుదేశం జనసేన, బిజెపి కూటమి పార్టీలను ఘన విజయంతో గెలిపించాలని సీనియర్ నాయకుడు కస్తూరి విశ్వనాథం నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుద్యాల అనిత దీప్తి, నగరిపాటి రేవతి ,దుద్యాల జయచంద్ర, అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి కొత్త బాలకృష్ణ, రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ షామీర్ భాష, కట్టవారిపల్లి, మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి నాగినేని రాంప్రసాద్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కళాచంద్ర, మల్లయ్య, పిచ్చయ్య ,సుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, నీరుగుట్టు యానాదయ్య, అడ్వకేట్ రెడ్డయ్య, ఎస్సీ సెల్ ఎర్ర తోటి సురేష్, మాడ పూరి శ్రీనివాసులు ,తదితర ముఖ్య సీనియర్ పాల్గొనడం జరిగినది.

# ఘనంగా ముగిసిన శ్రీ ఎల్లమ్మ తిరుణాల



సుండుపల్లె మేజర్‌న్యూస్ : సుండుపల్లి మండల కేంద్రానికి సమీపం లోని యల్లారెడ్డి గారిపల్లె సమీపంలో వెలిసివున్న ఆలయంలో శ్రీ ఎల్లమ్మ తల్లికి రెండు రోజుల నుండి ప్రత్యేక పూజలు హోమాలు పుట్ట మన్ను తేవడం ఈ కార్య క్రమాలను నిర్వహించి సోమవారం రాత్రి భక్తి శ్రద్ధలతో అంగ రంగ వైభవంగా తిరుణాల మహోత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వ హించారు.ఆలయ ధర్మకర్తలు శివారెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక తిరుణాల మహోత్సవాన్ని మొక్కుబడిగా చాందిని బండ్లు కట్టి సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా, చెక్కభజనలు, కోలాటం,లాంటి కార్యక్రమాలను నిర్వహించారు.

## గ్రామదేవతలకు అభిషేకం, పూజలు

భక్తిశ్రద్ధలతో మారెమ్మ కాళికా దేవిల వార్షికోత్సవం



సుండుపల్లె మేజర్‌న్యూస్: సుండు పల్లె మండలం లోని మాచి రెడ్డి గారి పల్లె గ్రామపంచాయితీ మిట్ట బిడికి సమీపంలో వెలసిన గ్రామ దేవతలు మారెమ్మ తల్లి, కాళీక దేవిల ఆలయంలో మంగళవారం వార్షికోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయాన్ని సిద్ధం చేసి, అమ్మవార్లకు ప్రత్యేకంగా అలం కరించి పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే సేవాలాల్ మహరాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో 100 కుటుంబాలకు పైగా టీడీపీలో చేరిక



పీలేరు, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లాపీలేరు నియోజకవర్గంలో సైకిల్ స్పీడు రోజురోజుకు పెరుగుతోంది. మండలంలోని దొడ్డిపల్లి, అగ్రహారం పంచాయతీ నుండి 100 కుటుంబాలకు పైగా సైకిలెక్కారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కలికిరి నగిరిపల్లె ఆయన నివాసంలో శివ రామపురం,కొత్తపేట, ఆకుల వారిపల్లి,అన్నంగి వారిపల్లి, బెస్తపల్లి పలు గ్రామాల నుండి వచ్చిన అందరిని కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ కొంతమంది స్వార్థపరులు మాతో ఉండి మళ్ళీ అధికారం కోసం పార్టీలు ఫిరాయించడం, భూ అక్రమాలకు పాల్పడడం జరిగిందని,అధికారం ఎప్పటికి శాశ్వితంకాదని అన్నారు. నారేసతీష్ రెడ్డి లాంటివారు పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా వారు అప్పటి నుండిమాతోనే నమ్మకంతో ఉన్నారని,అలాంటి వారికి ఎప్పుడు మాదగ్గర ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ బీజేపీ, జనసేన మహా కూటమి గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డివారి పల్లి సతీష్ రెడ్డి, మాలిక్ , స్వామి ఆనంద్,రమేష్, సుభాష్, రాజా, రెడ్డప్ప మరియు టిడిపి అభిమానులు పాల్గొన్నారు

## సామాజిక స్పృహ కలిగిన వారికే అవకాశం ఇవ్వాలి



రాజంపేట మేజర్‌న్యూస్: సామాజిక స్పృహ కలిగి, సేవా భావం కల వారికే రైల్వేకోడూరు టిడిపి అభ్యర్థిగా అవకాశం కల్పించాలని సీనియర్ న్యాయవాది జల్లి నారాయణ తెలియజేశారు. మంగళవారం ఆర్టిసి బస్టాండ్ వద్ద గల తన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ నేటి సమాజంలో భ్రష్టు పట్టిన అవినీతి రాజకీయాలను ప్రోత్సహిస్తు న్నారని, కేవలం ధనమే రాజకీయాలను శాసిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాస్ జనచైతన్య సేవాసమితి ద్వారా ఎంతో కాలంగా ప్రజా సేవ చేస్తున్నానని, సీనియర్ న్యాయవాదిగా అనేకమందికి న్యాయ సలహాలు ఇవ్వడమే కాక అండగా నిలబడి సేవలందించడం జరిగిందని అన్న అన్నారు. పుల్లంపేట మండలం, వత్తలూరు గొల్లవారిపల్లెకు చెందిన తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని., తనకు కుటుంబ విలువలు, పేదరికం, సమాజ స్పృహ పట్ల లోతైన అవగాహన ఉందని, తనకు టీడీపీ నుంచి రైల్వే కోడూరు టికెట్ కేటాయిస్తే రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ప్రతి మండలం లోనూ బంధు, మిత్ర బలం సంపూర్ణంగా ఉండటం వలన టీడీపీని అఖండ మెజారిటీతో గెలిపించుకోగల సత్తా ఉందని తెలియజేశారు. ఎలాగైతే నారాయణ నాయుడు హయాంలో తెలుగుదేశం పార్టీకి రైల్వేకోడూరు కంచుకోటలా ఉందో తిరిగి అదే పూర్వవైభవాన్ని తీసుకొస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. సేవా తత్పరుడిగా పేరుగాంచి రాజకీయాలకు సరికొత్త నిర్వచనం తెలిపిన తన తాత ఐన కవి రాజా బిరుదాంకితుడు, రైల్వే కోడూరు మొట్టమొదటి శాసనసభ్యులు డాక్టర్ బాల వెంకటసుబ్బయ్య స్ఫూర్తితో రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తూ శేష జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేయడానికి నిర్ణయిం చుకున్నట్లు తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తన కుటుంబంలో కమ్మ, రెడ్డి, వడ్డెర కులాలకు చెందిన కుటుంబ సభ్యులు ఉన్నారని, ఆది నుంచి కుల, మతాలకతీతంగా ఉంటూ కేవలం మానవతావాదులుగా నడుచుకుంటున్నామని., తనకు నియోజకవర్గం లో టిడిపి అధిష్టానం అవకాశం కల్పిస్తే గెలుపు జెండా ఎగురవేసి కుల, మత, వర్గాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలియజేశారు.

## వైకాపా అభ్యర్థి డాక్టర్ సుధ ఇంటింటి ప్రచారం



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధి గిరినగర్‌లో బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దాసరి సుధా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. రంగసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి మరియు యువ నాయకులు గిరి ప్రణీత్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రతి గడపకు తిరుగుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని ,ప్రతి ఇంటికి ఏదో రూపంలో సంక్షేమ పథకాలు అందడం సంతోషకర విషయం అన్నారు. రెండవసారి జగనన్నను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ సర్పంచ్ ప్రసాద్ , రాము, బాలుడాచారి, జగన్మోహన్ ఆచారి, శ్రీనివాస్ ఆచారి ,పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు టిడిపి లోకి చేరిక



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో 100కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరిక కొత్తపల్లె పంచాయితీ పరిధిలో టీచర్స్ కాలనీ నందు కాంట్రాక్టర్ కల్లూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, గంగిశెట్టి చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం టీచర్స్ కాలనీలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి అధ్యక్షతన వైకాపానువీడి తెలుగుదేశంపార్టీలో చేరిన కుటుంబాలు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి,మాజీ జెడ్పిటిసి తోటా మహేశ్వరరెడ్డి, రాజుపాలెం మండలం మాజీ ఎంపిపి ధనిరెడ్డి రామ చంద్రారెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళి తదితరులు పాల్గొన్నారు.

## 21,22 తేదీలలో నారా భువనేశ్వరి బద్వేలులో పర్యటన



బద్వేల్ మేజర్‌న్యూస్: ఈనెల 20,21, 22వ తేదీల్లో ఉమ్మడి కడప జిల్లాకు రానున్న నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమం లో భాగంగా మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్న నారా భువనేశ్వరి 20వ తేదీన రాయచోటి నియోజకవర్గంలోని గాలి వీడు మండలం ఎగువ గొట్టివీడులో బాధిత కుటుంబాన్ని పరామర్శించి చెక్కులు పంపిణి అదే రోజు మధ్యాహ్నం రాయచోటి పట్టణం రాజుల కాలనీలో బాధిత కుటుంబానికి పరామర్శ రాత్రికి తిరుపతిలో బసచేస్తారు. 21,22వ తేదీలల్లో బద్వేలులో నారా భువనేశ్వరి పర్యటిస్తారు. 21వ తేదీన తిరుమల దర్శనం చేసుకొని సాయంత్రానికి పోరుమామిళ్ల చేరుకోనున్న నారా భువనేశ్వరి పోరుమామిళ్ల మండలం కొత్తవీధి, బలిజకోట, చెన్నంపల్లి బాధిత కుటుంబాలను పరామర్శించి బద్వేలుకు చేరుకొనున్న భువనేశ్వరి రాత్రికి బద్వేల్ లోని ఆర్ ఆర్ కన్వె న్షన్ హాల్ లో బస 22వ తేదీన బద్వేల్ పట్టణంలోని గుంతపల్లి, లింగారెడ్డిపల్లి, కలసపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి,తెల్లపాడు గ్రామాల్లో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి చెక్కుల పంపిణి చేస్తారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన గూడూరుకు బయలుదేరి వెళ్ళనున్న భువనేశ్వరి.

## జగన్మోహన్ రెడ్డి మరోసారి సిఎం కావడం తథ్యం

### - మదనపల్లి వైసీపీ అభ్యర్థి నిసార్ అహ్మద్ ధీమా



మదనపల్లె, మేజర్‌న్యూస్: త్వరలో జరుగబోవు శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభంజనం సృష్టిస్తుందని,తద్వారా జగన్మోహన్ రెడ్డి మరోసారి ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని మదనపల్లి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి నిసార్ అహ్మద్ ధీమా వ్యక్తం చేశారు.మంగళవారం ఈశ్వరమ్మ కాలనీ వైస్ సర్పంచ్ అక్బర్ ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఇందులో భాగంగా అక్బర్ కుటుంబ సభ్యులతో కాసేపు మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకొని ప్రజారంజకమైన పాలనను అందిస్తున్నారని కొనియాడారు.ప్రజలకు నేరుగా ఇన్ని సంక్షేమ పథకాలు అందజేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదేనన్నారు. ఆయన చేసిన మంచిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మరో అవకాశం కల్పించాలని,తద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు అందుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ్ కుమార్,వైస్ చైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ బీఏ ఖాజా,సర్పంచ్ కరుణాకర్ రెడ్డి,జెసిఎస్ కన్వీనర్ నాగరాజు,20వ వార్డు ఇంచార్జ్ వినుతా భాయి, వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతాం

## వ్యక్తిగత విమర్శలకు మేము పోము : ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలు కాపాడుతూ ప్రజలకు అవసరమైన విషయాలను వారికి తెలియజేస్తూ మనం చేసిన అభివృద్ధిని ప్రజల కు చెప్పి ఓటు అడుగు తా మని, వ్యక్తిగత విమర్శలు అన వసర విషయాలు మాట్లాడను అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పో రెడ్డి నీవాసంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు ఏమి అభివృద్ధి జరిగిందో మంచి జరిగిందో ఆ విషయాలను ప్రస్తా విస్తూ ఓటు అడుగుతామని చెప్పారు. ప్రజల ప్రయోజనాలను కాపాడుతూ ప్రొద్దుటూరు అభివృద్ధికి ఎవరు ఏమేం చేశారో వాటిని తెలియజేస్తూ ఓటు అడగాలని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. తాను చేసిన అభివృద్ధితో తెలియజేస్తానన్నారు. టిడిపి కూడా ఆదర్శవంతమైన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ అయిదు సంవత్సరాల న పాలనలో రాష్ట్రానికి ఏం మేలు జరిగింది ప్రజలు ప్రయోజనాన్ని ఎలా పొందారు అన్న విషయాలపై ప్రజలకు తెలియజేస్తూ ఓట్ల అభ్యర్థిస్తామన్నారు 20 సంవత్సరాల నుంచి పట్టి పీడిస్తున్న తాగునీటి సమస్యను పరిష్కరించానన్నారు. పట్టణంలోని అన్నివార్డుల్లో తాగునీటి అందించామని చెప్పారు. గతంలో అర్ధరాత్రి వరకు మహిళలు నీటి కోసం కావలా కాయాల్సి వచ్చేదని, ప్రస్తుతం అలాంటి వరిస్థితి ఏమి లేదని అన్నారు రూ.120 కోట్లతో 41 వార్డులో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. దాదాపు రూ.300 కోట్లు నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక, నదుపాయాలు ఏర్పాటు చేశానన్నారు. నియోజ కవర్గం ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రా లు ఏర్పాటు చేశానన్నారు. 24 వేల ఇళ్ల పటాల ప్రజలకు అందించామ న్నారు. ఈనెల 27వ తేదీన ముఖ్యమంత్రి జగన్ బస్సు యాత్ర చేపట్టారని మధ్యాహ్నం పొద్దుటూరులో భోజనం చేసి నాలుగు గంటలకు కడప జిల్లా పార్ల మెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు లక్ష మంది, ప్రజలతో కలిసి ముఖ్య మంత్రి జగన్ ప్రసంగిస్తారన్నారు. మొదటి సభ పొద్దుటూరులోనే ఏర్పాటు చేయడం శుభపరిణామమని అన్నారు.



# నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి... తహసిల్దార్ అనిల్ కుమార్.




ములకలచెరువు,మేజర్‌న్యూస్:ములకలచెరువు మండల కేంద్రంలో మంగళవారం తహసీల్దార్ అనిల్ కుమార్, ఎం పి డి ఓ పోలప్ప, ఎస్ఐ తిప్పే స్వామి ఆధ్వర్యంలో మండల కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ఓటు మన జన్మకు హక్కు, ఓటును సద్వినియోగం చేసుకోవాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ ర్యాలీగా వెళ్లి మానవహారం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ఓటు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును నిర్భయంగా విని యోగించు కోవాలని, ఓటు హక్కు వినియోగంలో ఓటర్లు ధైర్యంగా తమ ఓటు తాము వేసుకొనేలా చట్టం ప్రతిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు.వోటింగ్ శాతం పెంచాలని సుస్థిరపాలనకు తోడ్పాడాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడిఓ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, వెలుగు సిబ్బంది మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి:తహసిల్దార్ బ్రహ్మయ్య.

తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: తంబళ్లపల్లె మండలంలోని ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా వేసి సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బ్రహ్మయ్య సూచించారు. మంగళవారం ఓటు హక్కు సద్వినియోగం పై ఐకెపి మహిళా సమాఖ్య సభ్యులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం నుండి తంబళ్లపల్లె పురవీధుల్లో మండల స్థాయి అధికారులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ అనంతరం క్రాస్ రోడ్ లో మానవ హారం నిర్వహించారు. ఓటు మన జన్మకు హక్కు, ఓటును సద్విని యోగం చేసుకోవాలని నినాదాలు చేస్తూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని ఓటర్లు తమ ప్రాంత అభివృద్ధికి తమకు నచ్చిన నాయకుని ఎన్నుకొని తమ ప్రాంత అభివృద్ధికి బాటలు వేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు వినియోగంలో ఓటర్లు ధైర్యంగా తమ ఓటు తాము వేసుకొనేలా చట్టం ప్రతిష్ట చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, ఏపీఎం గంగాధర్, సీసీలు భవాని శంకర్, ఆదిలక్ష్మి, భద్రయ్య, అంశీరాబేగం, అంగన్వాడి సూపర్వైజర్లు మండలంలోని మహిళా సమాఖ్య సభ్యులు, అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఓటు నమోదుకు మరో చివరి అవకాశం




లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్: లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం లక్కిరెడ్డిపల్లి తహసిల్దారు మరియు రాయచోటి నియోజకవర్గం నోడల్ ఆఫీసర్ కే కుమార్ స్వామి కొత్త ఓట్లు నమూనా కార్యక్రమం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మే 13వ తేదీకి ఎన్నికలు నిర్ణయిం చడంతో కొత్త ఓటు నమోదుకు మరోసారి చివరి అవకాశం కల్పించిన ఎన్నికల కమిషన్ ఆదేశం ప్రకారం ఏప్రిల్ 15వ తేదీలోగా 18 ఏళ్ల వయసు నిండిన వారికి కొత్త ఓటు నమోదుకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ ఉత్తర్వుల నేపథ్యంలో 18 ఏళ్లు వయసు నిండిన వారు ఇప్పటివరకు ఓటు నమోదు చేసుకొని వారు ఓటు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన వారు ఉపయోగించుకోవాలని వారన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఓటు ప్రతి ఒక్కరు విని యోగించు కోవాలని ఓటు మార్పులు చేర్పులు చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దారు రెడ్డన్న మండల స్థాయి అధికారులు అధికారులు ఆర్ఐ సంపత్ కుమార్ వీఆర్వోలు వీఆర్ఏలు వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధినేత ఆదేశాలకు కట్టుబడకపోతే వేటు తప్పదు

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి..

ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఆరు మండలాల టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్ని రకాల సర్వేలు నిర్వహించి జయచంద్ర రెడ్డి నాయకత్వాన్ని బలపరిచారని తంబళ్లపల్లెలో ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పని చేయాలని అలా కాకుండా కొందరు అసత్య ప్రచారాలు, సమస్యలు సృష్టిస్తే ఖచ్చితంగా వేటు తప్పదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హెచ్చరించారు. తంబళ్లపల్లి నియోజకవర్గం లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి గెలుపు కోసం మండలాల నాయకులు ప్రణాళిక బద్ధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. అధినేత చంద్రబాబు ఆదేశాలతో మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలతో పాటు వైకాపా ప్రభుత్వం గత ఐదేళ్లుగా చేసిన అరాచకం, దౌర్జన్యాలు, భూ దోపిడి, మాఫియాలపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరిగేలా ప్రతి గడపకు చేరవేయాలి అన్నారు. రాబోయే ఎన్నికల్లో పోలింగ్ బూత్ కమిటీలు కీలకంగా పనిచేయాల్సి ఉంటుందని వారి సేవలను స్థానికంగా గల నాయకులు సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్లా లన్నారు. ఎన్నికల ప్రచారంలో మన మిత్ర పక్షాలైన జనసేన, బిజెపి నాయ కులు, కార్యకర్తలు లను కలుపుకొని మారుమూల గ్రామాలలో ప్రచారం ఉదృతం చేయాలని ఉత్తేజపరిచారు. రాబోయేది టిడిపి, జనసేన, బిజెపి, ఉమ్మడి ప్రభుత్వమేనని నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రతిరోజు మండల స్థాయి నుండి జరిగిన ప్రచార కార్యక్రమాల వివరాలను కేంద్ర పార్టీ కార్యాలయానికి వివరాలు అందేలా చూడాలని ఎక్కడ ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎప్పటికప్పుడు తంబళ్లపల్లె టిడిపి అభ్యర్థి జయచంద్ర రెడ్డి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.తంబళ్లపల్లెలో విజయకేతనం ఎగురవేసి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు కానుక ఇచ్చేంతవరకు ప్రతి ఒక్కరు ఓ సైనికుడి లా




పోరాటం చేయాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం లోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారని రాబోయే రోజులు కీలకంగా పని చేయాల్సి ఉంటుందని ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి తెలుగుదేశం పార్టీ విజయ పతాకం ఎగుర వేయడానికి సమిష్టిగా కలిసి రావాలన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మరియు టిడిపి అభ్యర్థి జయచంద్ర రెడ్డిని పార్లమెంటు కార్యదర్శి కార్యదర్శి పూస చంద్రమోహన్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ అయూబ్, మాజీ ఎంపీటీసీ ఎన్వి రమణారెడ్డి, విశ్వనాథరెడ్డి, ఎస్ విశ్వనాథరెడ్డి, వసంత రెడ్డి ఆరు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, కార్యనిర్వాహక సభ్యులు, సీనియర్ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ బైకుల చోరీ ముఠా అరెస్ట్

మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్: రాయల్ ఎన్ఫీల్డ్ (బుల్లెట్ బైకులను) చోరీ చేస్తున్న దొంగల ముఠాను మదనపల్లె పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి రెండవ పట్టణ సీఐ యువరాజు, ఎస్సై లు వెంకటసుబ్బయ్య, ఇనయతుల్ల కథనం మేరకు.. మదనపల్లిలో ఈ నెల 4న బుల్లెట్ బైక్ చోరిపై కంప్లైంట్ అందిందన్నారు. కేసు నమోదుచేసి నాలుగు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టి పలమనేరు కు చెందిన స్కూటర్ మెకానిక్ జావీద్, ముజంబల్, పటాన్ ఇర్ఫాన్ ఖాన్, అక్బర్ హుస్సేన్, తంబళ్లపల్లి నియోజకవర్గం లోని పిటిఎం కు చెందిన బాలు(21) ఐదుగురు ముఠాగా ఏర్పడి పలమనేరు, మదనపల్లి ప్రాంతాలలో బుల్లెట్ బైక్ లను దొంగలించి తీసుకెళ్లి పొరుగు జిల్లాలలో విక్రయించ డానికి మదనపల్లి కదిరి – చిత్తూరు జాతీయ రహదారి లోని ఇసుక నూతిపల్లి వద్ద దొంగల ముఠా బైకులతో ఉన్నట్లు పక్క సమాచారం అందిందన్నారు. వెంటనే తనతో పాటు ఎస్ఐ లు సిబ్బంది వెళ్లి నిందితులను పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన దొంగల ముఠా దగ్గర రూ. 8 లక్షలకు పైగా ఖరీదైన ఆరు (రాయల్ ఎన్ ఫీల్డ్ )బుల్లెట్ బైక్ లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి సీజ్ చేసి నేరం అంగీకరించడంతో అరెస్టు చేశామని తెలిపారు. వీరంతా జల్సాలకు అలవాటు పడి చిన్న వయసులోనే దొంగతనాలు చేస్తున్నారని తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఇదిలా ఉండగా నిందితులను పట్టుకోవడానికి ప్రతిభ కనబరిచిన ఎస్సై లు వెంకటసుబ్బయ్య, ఇనయతుల్లా లతో పాటు సిబ్బంది శంకర్, ప్రసాద్, భద్ర, శివ ను అభినందించటం జరిగిందని సీఐ యువరాజు తెలిపారు.

# మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి, లక్ష్మణ్ ల జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

రాయచోటి టౌన్ మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం రోజు అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణనములోని శ్రీ దీపా బ్లడ్ బ్యాంక్ లో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ బ్లడ్ ప్రపమోటర్ సయ్యద్ మైనుద్దీన్,పదిలం శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదానం శిబిరం నందు మండిపల్లి సోదరులు మండిపల్లె లక్ష్మణ్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అనంతరం మండిపల్లె లక్ష్మణ్ మాట్లాడుతూ మనం రక్తదానము చేస్తున్నాము అంటే మరొ ముగ్గురు ప్రాణాలు కాపాడిన వారు అవ్వుతామనీ ,రక్తదానం చేయడం ఇది వరకు పోల్చుకుంటే ఇప్పుడు చాలా మంది యువకులు రక్తదానం చెయ్యడానికి ముందుకు వస్తొన్నారు అన్నారు అలాగే ఇంత మంది యువకులు భారీ ఎత్తున యువకులు రక్తదానం చెయ్యడానికి ముందుకు రావడం చాలా సంతోష దగ్గ విషయం మన్నారు. రక్త దానం చేయడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు,క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటివి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ,ఎన్నో సర్వేల ద్వారా తెలిసిందని,ప్రతి ఒక్కరూ రక్తదానకి ముందుకు రావాలని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు.ఇంత గా రక్తదానం చేస్తున్న కూడా రక్త కొరత చాలా త్రివరంగా



ఉంది అనంతరం ఆయన రక్తదానము చేసిన వారికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సర్టిఫికెట్స్,హాట్ బాక్సులను కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్, బిందు రెడ్డి, జయరామ్ రెడ్డి, శివా రెడ్డి, దేవా, చిన్న, పదిలం శివా, కొండా రెడ్డి, నంద యాదవ్, మద్దిరాల అనిల్, అలాగే మండిపల్లె కుటుంబ అభిమానులు మరియు రక్తదాతలు,రక్తనిది సిబ్బంది పాల్గొన్నారు

## పత్రికలో వచ్చిన కథనం అచ్చర సత్యం

**మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి**



వల్లూరు, మేజర్‌న్యూస్ : గత నాలుగు రోజుల కిందట స్థానిక ఎమ్మెల్యే పై వచ్చిన కథనం అక్షర సత్యమని మండల టిడిపి అధ్యక్షులు లేబాక నాగేశ్వర్ రెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డిలు అన్నారు, మండల పరిధిలోని మండల టిడిపి కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అధికారం అడ్డం పెట్టుకొని అక్రమాలకు పట్టం కట్టింది ఎమ్మెల్యే అని కొద్దిరోజుల కిందట ఓ పత్రికలో ప్రచురణైన వార్త అచ్చరసత్యం అన్నారు, కమలాపురంలో అభివృద్ధి ఎక్కడ జరగలేదు కానీ అక్రమాలు జరిగాయన్నారు, మీ అక్రమాలు కడప ప్రజలకు కమలాపురం నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నారు, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఇక మిమ్మల్ని నమ్మరని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎల్లప్పగారి రామ చంద్రారెడ్డి, దిగువపల్లి టిడిపి నాయకులు మదన్ మోహన్ రెడ్డి, కడప పార్లమెంట్ బిసి కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్, కమలాపురం నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పుల్లగూర శ్రీనివాసులు, సద్దాం హుస్సేన్, తప్పెట్ల టిడిపి నాయకులు రామ్మోహన్ రెడ్డి, వెంకటేశాపురం టిడిపి నాయకులు నరసింహ, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణ తరగతులు

రాయచోటి, మేజర్‌న్యూస్ : కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ వారి ఆధ్వర్యంలో టైలరింగ్ (30 రోజులు), బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్ (30 రోజులు) లపై గ్రామీణ మహిళలకు ఈనెల 20 నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. 18 సంవత్సరాల నుంచి 45 సంవత్సరాల వయస్సు కల గ్రామీణ నిరుద్యోగ మహిళలు ఈ శిక్షణా కార్యక్రమాలకు అర్హులనీ అధికారులు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఈ శిక్షణా తరగతులలో ప్రాధాన్యత ఇవ్వబడును.దూరప్రాంతాల నుంచి వచ్చు వారికి ఉచిత వసతి మరియు భోజన సౌకర్యాలను కల్పించబడును. గ్రామీణ ప్రాంతాలలోని అర్హులైన నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత శిక్షణ తరగతుల కొరకు తమ యొక్క ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డులతో కడప లో ఉన్న కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి సంస్థకు వెళ్లి రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల కోసం 9440905478, 9985606866 నంబర్లకు సంప్రదించగలరు.

## ఆర్టిపిపిలో ఏపీ ఇంటర్ సర్కిల్ కబాడీ గేమ్స్



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీలో ఇన్‌చార్జ్ ముఖ్య ఇంజనీరు సోమశేఖర్ రెడ్డి మంగళవారం స్పోర్ట్స్ జెండాను ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు.అనంతరం వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆటంకాలు అధిగమిస్తే విజయం మీదే అన్నారు. మన భారతీయులు ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సంపాదించడం గగనమైపో తోంది. ఒలంపిక్స్ యాజమాన్యం ఆత్మహింస అనే గేమ్ ని ప్రవేశపెడితే అందులో గోల్డ్,సిల్వర్, బ్రాంజ్ అన్ని పథకాలు మనకే దక్కుతాయని డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. అని గుర్తు చేశారు.ఇది అక్షరాల నిజం మనలో ఎంతమంది టాలెంట్ ఉన్నా ఏదో లోపం ఉందనుకుంటూ తమ ప్రగతికి తామే అడ్డుపడుతున్న దురదృష్టవంతులు మనదేశంలో ఇంకా ఉన్నారు వారిలో యువతరం అధికంగా ఉండడం శోచనీయం అన్నారు. ఏది తనంత తానే నీ దరికి రాదు శోధించి సాధించాలి అదే ధీర గుణం అన్నారు. ఈ కార్యక్రమం లో సివిల్ పర్యవేక్షణఅధికారి శ్రీధర్, జీఎం ఫైనాన్స్, బాలాజీ, వెల్ఫేర్ ఆఫీసర్ చార్లెస్, అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా 10వ తరగతి పరీక్షలు



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : మండలంలో 10వ తరగతి పరీక్షలు రెండవ రోజు మంగళవారం కూడా సజావుగా జరిగాయని మండల విద్యాశా ఖాధికారి శివ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసారు. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల చిలమకూరు 'సి' సెంటర్ ను బందోబస్తును సి.ఐ. ఈశ్వరయ్య పర్యవేక్షించారు. తదనంతరం ఎస్.ఐ. బాస్కర్ రెడ్డి , ఆయనతో పాటు ఒక పోలీస్ కానిస్టేబుల్, ఒక హోమ్ గార్డ్, ఇద్దరూ సచివాలయ మహిళా పోలీసులను కూడా ఏర్పాటు చేశామన్నారు. వీరు పరీక్షలు అన్ని పూర్తిఅ య్యేంత వరకు విదులు నిర్వహిస్తారని సి.ఐ. తెలియజేసారు. రెండవ రోజు పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 818, ప్రైవేట్ అభ్యర్థులు 37 మంది పరీక్షలు వ్రాయవలసి ఉండగా, పరీక్షకు రెగ్యులర్ విద్యార్థులు 817, ప్రైవేట్ అభ్యర్థులు 31 మంది హాజరు కాగా, రెగ్యులర్ విద్యార్థులు 01, ప్రైవేట్ అభ్యర్థులు 6, మొత్తం 7 మంది గైర్హాజరు అయ్యారని మండల విద్యాశాఖాధికారి తెలిపారు.

## గ్రామాల్లో స్వచ్ఛ భారత్




వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని కుమ్మరాంపల్లి, నందిపల్లి గ్రామాల్లో స్వచ్ఛ భారత్ నిర్వహించినట్లు ఎన్ఎస్ఎస్ అధికారులు తిరుపతి రెడ్డి, ఇందుమతిలు తెలిపారు. మంగళవారం ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ, ఒంగోలు ట్రిపుల్ ఐటి క్యాంపస్ లకు చెందిన ఎన్ఎస్ఎస్ 12,14 విభాగం విద్య వాలంటీర్లలు ఆయా గ్రామాల్లోని గుడి, బడి, అంగన్వాడీ కేంద్రాల పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. అలాగే మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉమెన్స్ ఎడ్యూకేషన్ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. విద్యా అనేది ప్రతి పౌరునీ హక్కు, ఇది లింగ వివక్షను అరికట్టేందుకు తోడ్పడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధుసూదన్ తదిత రులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన




వేంపల్లె మేజర్‌న్యూస్: మండల పరిధిలో ఉన్న కుమ్మరాంపల్లి గ్రామం లోని ప్రజలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించినట్లు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి తెలిపారు. మంగళవారం వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం అధికారులు డాక్టర్ మల్లేశ్వరమ్మ, విద్యా వాలంటీర్లు ఓటు హక్కు వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఓటు అవగాహనపై ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి వివరిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వాలు ఏర్పాటుకు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అలాగే ఓటు హక్కు, ప్రాముఖ్యత గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్కూల్ హెచ్ఎం రెడ్డి మాలతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపవరం తాసిల్దార్ ఆగడాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా



బద్వేలు మేజర్‌న్యూస్: అధికార పార్టీ అనుయాయులతోనూ రౌడీ మూకలతో పేదలను బెదిరిస్తే భయపడే సమస్య లేదని తరిమి తరిమి కొడతా మని పేదల హెచ్చరిక బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలంలో గత రెండు నెలల క్రితం ఇల్లు లేని నిరుపేదలు పి. పి.కుంట వద్ద సర్వే నెంబరు 15,64 నందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకుని అక్కడే స్థిర నివాసం ఉంటూ రాత్రింబవళ్లు జీవిస్తున్నారని అలాంటి వారిపై నిన్నటి రోజున గోపవరం తాసిల్దార్ అధికార పార్టీ నాయకులకు అమ్ముడుపోయి,ఒత్తిళ్లకు గురై సమస్యను పరిష్కరించాల్సిం ది పోయి గుడిసె వాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ జెసిబిలను తీసుకెళ్లి కూల్చే ప్రయత్నం చేయగా అక్కడ ఉన్న మహిళలు పెద్ద ఎత్తున తిరగబడితే వారిపై పోలీసులతో కొంతమంది రౌడీ మూకలతో దాడి చేయించడం సిగ్గు చేటని, విఆర్ఓ వెంకటేశ్వర్లు పేద మహిళలు వంట చేసుకుని గ్యాస్ సిలిండర్ సైతం ఎత్తుకెళ్లి జీపుల్లో వేయడం సరికాదని నిజంగా గోపవరం రెవిన్యూ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే వారి కార్యాలయం నుంచి సర్వే ప్రారంభించి పి.పి.కుంట వద్ద ఉన్న హెలిపాడ్ స్థలం వరకు అన్ని భూములు అధికార పార్టీ అనుయాయుల కబంధహస్తాల్లో కబ్జాకు గురయ్యాయని వాటిని స్వాధీనం చేసుకొని నిజాయితీ నిరూపించుకొని పేదల జోలికి రావాలని కాదు కూడదు అని ప్రయత్నం చేస్తే ఒక్క అంగుళం కూడా అక్కడనుండి కదిలేది లేదని సిపిఐ భూపోరాట కమిటీ కన్వీనర్ పీ.వీ. రమణ హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గోపవరం మండల కార్యదర్శి పెంచలయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం (బికేఎంయు) మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, అఖిలభారత యువజన సంఘం (ఏ ఐ వై ఎఫ్) బద్వేలు ఏరియా నాయకులు బండి అనిల్ కుమార్, భూ పోరాట కమిటీ సభ్యులు కిరణ్,నరసింహ ప్రతాప్, ఓబులమ్మ, లక్ష్మమ్మ వెంకటయ్య,ప్రభాకర్, నాగరాజు సుబ్బరాయుడు తదిత రులు పాల్గొన్నారు

## ఎన్నికలు మరియు ఓటరు నమోదుపై అవగాహన పై ర్యాలీ

**అనీబెసెంట్ సర్కిల్ నందు మానవహారం**



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఎన్నికలు ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్డీఓ హరిప్రసాద్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి మదనపల్లి ఆర్డీఓ హరిప్రసాద్,తహశీల్దార్ రమాదేవి,మునిసిపల్ కమిషనర్ ప్రమీల, ఎంపిడిఓ భాను ప్రసాద్,సీడీపీఓ సుజాత,వన్ టౌన్ సీఐ వల్లి బషు, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ,మెప్మా ఏపీఎం,సిబ్బంది హాజరయ్యారు.అదేవిధంగా బిఎల్వోలు, సూపర్వైజర్స్,సచివాలయ సిబ్బంది,ఎలక్షన్ నోడల్ ఆఫీసర్,ఐసిడిఎస్ సిబ్బంది,డ్వాక్రా మహిళలు,ఎలక్షన్ సెక్టోరియల్ ఆఫీసర్స్,ఎంఎంసీ డ్యూటీ ఆఫీసర్స్ సంయుక్తంగా ఓటర్ నమోదు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే అనీబెసెంట్ సర్కిల్ నందు మానవహారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఎంతో విలువైనదన్నారు.ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకో వాలన్నారు. అనంతరం మండల మహిళా సమాఖ్య భవన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఓ భానుప్రసాద్ మాట్లాడుతూ ఏపీఎం, ఎంఎంఎస్ ఛైర్మన్,సెక్రెటరీ,కోశాధికారిల ఆధ్వర్యములో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఓటరు నమోదు,ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించి, చైతన్య పర్చడం జరిగిందని తెలిపారు.ఎన్నికల నియమ, నిబంధ నలను అందరూ తప్పక పాటించాలన్నారు.

# గేట్ కు గౌతమి విద్యార్థులు ఎంపిక



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : గేట్ ప్రవేశ పరీక్షలో గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇద్దరూ అర్హత సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. మంగళవారం జమ్మలమడుగు రోడ్డులోని పెద్ద శెట్టి పల్లె వద్ద ఉన్న గౌతమి మహిళా ఇంజనీర్ కళాశాలలో గేట్‌కు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా రామసుబ్బమ్మ మాట్లాడుతూ ఇఇఇ డిపార్‌మెంట్‌కు చెందిన ఏ. కృష్ణ వేణి, ఈసీఈ డిపార్‌మెంట్‌కు చెందిన ఎస్.జ్యోతి గేట్ పరీక్షలలో రాణించారన్నారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంలోనే విద్యార్థుల భవిష్యత్ ఉందని తెలిపారు. కళాశాల డైరెక్టర్లు నాగూర్ రవీంద్రారెడ్డి, కరస్పాండెంట్, బాబమ్మ కో డైరెక్టర్ శైలుషా మరియు డిప్లమా ప్రిన్సిపల్ వై. ప్రకాష్‌రావులు వివిధ విభాగ అధిపతులు బాలసుబ్బన్న, మహమ్మద్ జబీర్, యాకూబ్ అలీ, విజయమ్మలు అభినందించారు.

# ముగిసిన జెఎన్‌టియుఏ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ బాలికల టీమ్ శిక్షణా శిబిరం



రాజంపేట, మేజర్‌న్యూస్ : బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 14వ తేది నుంచి 19వ తేది వరకు జె.ఎన్..టి.యుఏ అనంతపురం యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా జట్టుకు నిర్వహించిన శిక్షణా శిబిరం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు విజయం సాధించి జెఎన్‌టియు యూనివర్సిటీకి, తమ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగముని మాట్లాడుతూ ఈనెల 20వ తేది నుంచి 25వ తేది వరకు తమిళనాడులోని దిండిగల్ నందు నిర్వహించనున్న బాల్ బ్యాడ్మింటన్ క్రీడలలో తమ కళాశాల విద్యార్థినీలు పాల్గొననున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి నాగముని, పరిపాలన అధికారి నూకా సుబ్బారెడ్డి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఎస్ సైపుల్లా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాగళం" సభలో భద్రతా వైఫల్యం

**కడప జిల్లా టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి డిమాండ్**

మైదుకూరు, మేజర్‌న్యూస్ : ప్రజాగళం" సభలో భద్రతా వైఫల్యం భద్రత కల్పించడంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి అని కడప జిల్లా టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి పి ముని శేఖర్ రెడ్డి డిమాండ్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన దేశ ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన చిలకలూరి పేట బొప్పాడి "ప్రజాగళం" సభ భద్రతలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు ఉన్నాతాధికారులపై చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. లక్షలాదిమంది జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన పోలీసులు చోద్యం చూడటం దేనికి సంకేతం. బీజేపీ, టీడీపీ, జనసేన తొలి ఎన్డీఏ సభ నభూతో నభవిష్యత్ అన్నట్టు విజయవంతమైంది. అనిమూడు పార్టీల కార్యకర్తలు, అభిమానులంతా పాల్గొని సభను విజయవంతం చేశారు. అయితే ట్రాఫిక్ జామ్ వల్ల వేలాదిమంది సభకు రాలేకపోయారు. లక్షలాదిమంది ప్రజలు హాజరైన సభకు పోలీసులు ఇచ్చే భద్రత ఇదేనా? కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది.స్వయంగా ప్రధాని హాజరైన సభ వైపు జనం తోసుకొస్తుంటే నియంత్రించాల్సిన బాధ్యత పోలీసులకు లేదా.. పోల్స్ ఎక్కిన వారు దిగాలని, వారిని స్థానిక పోలీసులు నియంత్రించాలని స్వయంగా ప్రధానే చెప్పారంటే పోలీసు వైఖరి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. జగన్ రెడ్డి ప్రభుత్వంతో పాటు అందులో పనిచేస్తున్న కొందరు అధికారులు ఉద్దేశపూర్వకంగానే సభకు అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నించారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు సభను విజయవంతం చేశారు.

# రామాలయంలో కోతులు పట్టివేత



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ : ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామిని దర్శించుకోవడం నిమిత్తం ఆలయానికి వస్తున్న భక్తులకు కోతుల నుండి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆలయ టిటిడి అధికారులు బోన్లు ఏర్పాటు చేసి ఆ బోనుల సహాయంతో మంగళవారం కోతులను పట్టించి దూర ప్రాంతాల్లో వదిలేయడం జరిగింది. అదేవిధంగా రానున్న శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలను దృష్టిలో ఉంచుకొని బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తులకు కోతుల నుండి ఎటువంటి చిన్నపాటి ప్రమాదం కూడా జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా కోతులను పట్టించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆలయ గోపురాల్లోని అక్కడక్కడ తేనె పెట్టెలు కొలువుతీరి ఉండడంతో వాటిని కూడా తొలగించారు. గడిచిన రోజుల కిందట ఆలయ పరిసర భాగంలో ఒక తేనె పట్టును ఆకతాయిలు లేపడంతో తేనెటీగలన్నీ ఆలయంలోకి వచ్చి భక్తులపై బీభత్సం సృష్టించి కుట్టడంతో తప్పించుకుంటూ ఆలయం బయటకి పరుగులు తీయడం జరిగింది. కావున ముందు జాగ్రత్తగా బ్రహ్మోత్సవాల్లో ఎటువంటి అపశృతి కలవకుండా ఉండేందుకు ఆలయ పరిసర భాగాల్లో ఉన్న తేనె పట్టులను, కోతులను తొలగించినట్లు ఆలయ టిటిడి అధికారులు తెలియజేశారు. దీంతో టీటీడీ అధికారులను భక్తులు స్థానికులు అభినందించడం జరిగింది.

# పచ్చని చెట్లను నరికివేయడం పర్యావరణానికి ముప్పు

**సబ్ డిఎఫ్ఓకు మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు**



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణంలో పచ్చని చెట్లను రాత్రికి రాత్రే నరికి వేస్తుండడం మరియు చెట్ల కొమ్మలను సైతం నిర్దాక్షిణ్యంగా తొలగిస్తూ ఉండటంపైన చర్యలు తీసుకొని ప్రజల్లో పచ్చదన్నాన్ని పెంపొందించి చెట్లని కాపాడటంపైన విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన పెంచాలని అభ్యర్థిస్తూ మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు మరియు కార్యవర్గ సభ్యులు ఫారెస్ట్ డివిజనల్ కార్యాలయంలో సబ్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాసులుకు మరియు మదన్మోహన్ రెడ్డికి మంగళవారం వినతిపత్రాలు అందజేయడం జరిగినది.దీనిపై వారు సానుకూలంగా స్పందిస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని తెలియజేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పచ్చదనానికి కేంద్ర బిందువుగా ఉన్న మదనపల్లి పట్టణంలో రోజురోజుకు పచ్చదనం హరించుకోవడంపైన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితుల్ని నేపథ్యంలో వేసవిలో ఎండల తీవ్రత మరింత సమస్య సమస్యాత్మకంగా మారుతోందని కావున చెట్ల సంరక్షణ పచ్చదనాన్ని పెంపొందించడంపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని కోరామన్నారు.మరోవైపు అడవులకు నిప్పు,పర్యావరణానికి ముప్పు అని ప్రజలు ఈ విషయాలను గ్రహించి భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,ప్రధాన కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,టీ.ఎస్.ఎ కృష్ణమూర్తి,ఎస్.రెడ్డప్ప రెడ్డి,ఆడిటర్ రామచంద్ర రావు పాల్గొన్నారు.

# కలమల్ల పిఎస్ పరిధిలో కేంద్ర బలగాల కవాతు

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కలమల్ల, మాలెపాడు, ఇల్లూరు, చిన్నదండ్లూరు, గ్రామాలలో ఎస్పీ ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మంగళవారం ఎస్సై సంజీవరెడ్డి కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలల్లో భాగంగా సమస్యాత్మకమైన గ్రామాలలో ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు కేంద్ర బలగాలు ఉన్నారనే ధైర్యం ప్రజల్లో కల్పించేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఏపీకి ప్రత్యేక హొదా పైనే రాహుల్ గాంధీ తొలి సంతకం

**రాజంపేట పార్లమెంటరీ కాంగ్రెస్ నాయకుడు గాజుల భాస్కర్**



చిన్నమండెం, మేజర్‌న్యూస్: ఏపీకి ప్రత్యేక హొదాపైనే రాహుల్ గాంధీ తొలిసంతకం పెడతారని రాజంపేట పార్లమెంటరీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గాజుల భాస్కర్ అన్నారు. బిజెపి పార్టీని నిలదీసి ప్రత్యేక హొదా సాధించలేనటువంటి బాబు, జగన్, పవన్‌లు ఆంధ్ర రాష్ట్రానికి ఈ దినం వరకు కూడా రాజధాని చూపించలేనటువంటి వారు బిజెపి కనుసనల్లో పనిచేస్తున్నారని చెప్పారు. వైసీపీ పార్టీ , తెలుగుదేశం , జనసేన పార్టీలు 10 సంవత్సరాలు బీజేపీ పార్టీ అధికారంలో ఉండి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హొదా ఇవ్వలేనటువంటి బిజెపి పార్టీకి ఊడిగం చేస్తున్నటువంటి ఈ మూడు పార్టీలు కూడా ఈ రాష్ట్రం నుంచియేలివేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక హొదా ఇస్తాం రాహుల్ గాంధీ తొలి సంతకమే పెడతానని ఒక సమావేశంలో చెప్పడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.మంగళవారం ఆయన ఫోన్ చేసి మాట్లాడుతూ వైసిపి వలన కక్ష సాధింపు తప్పా, ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి జరిగింది ఏమిటో మీరే చెప్పాలి. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు లక్ష రూపాయలు, నిరుపేద మహిళలకు ప్రతినెల రూ.5000/- మహిళలకు వంటగ్యాస్ 500/- రూపాయలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. రైతులకు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర, ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ, వృద్ధులకు, వికలాంగులకు రూ.5000/-వితంతువులకు రూ.4000/-పెన్షన్ అందిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీ ప్రజలు ఒక్కసారి ఆలోచించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి దేశాన్ని మోడీ కబంధహస్తాల్లోంచి రక్షించాలని గాజుల భాస్కర్ కోరారు.

# మిట్స్ కళాశాలలో కెరీర్ రెడీనెస్ ప్రోగ్రాం



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగం వారు కెరీర్ రెడీనెస్ ప్రోగ్రాంను విద్యార్థులకు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్మార్ట్ బ్రిడ్జ్ కంపెనీ డైరెక్టర్ యుక్తేష్ చింతమడక పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఉద్యోగంలో చేరాలంటే కష్టపడాలని,అందుకోసం విద్యార్థులకు ముందస్తు ప్లానింగ్ ఎంతో అవసరమన్నారు.అవకాశాలు వచ్చే వరకూ వేచి ఉండకుండా మంచి అవకాశాలను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, ఉద్యోగా లు దొరకడమంటే ఆషామాషీ కాదన్నారు.అందులోనూ ఇప్పుడు ప్రతి రంగంలోనూ తీవ్రమైన పోటీ పరిస్థితులు నెలకొన్నాయనే విషయాన్నీ మరవొద్దని విద్యార్థులతో అన్నారు.కళాశాలలో జరిగే రకరకాల సాంస్కృతిక,విజ్ఞాన కార్యక్రమాల్లో పాల్గొనాలని,ఇవి కూడా కెరీర్‌లో ఎంతో ప్లస్ పాయింట్ అవుతాయన్నారు.స్వచ్ఛందంగా సమాజసేవ చేయడం వంటివి మీ రెస్యూమికి అదనపు అర్హతలుగా పరిగణించబడతాయని,రకరకాల కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం వల్ల వర్క్‌ప్లేస్ స్కిల్స్‌ను కూడా పెంచుకోగలుగుతారన్నారు. కెరీర్ పరంగా వచ్చిన ఏ అవకాశాన్నీ విద్యార్థులు వదలుకోకుండా ఉపయోగించుకోవాలని,మీకు తరచూ జరిగే గెస్ట్ లెక్చర్లను మిస్ అవ్వొదని, వాటి నుంచి సబ్జక్టు పరంగా మీ అనుమానాలను నిర్వీర్యం చేసుకోవచ్చునన్నారు. కార్పొరేట్ కంపెనీల్లో అనేక కొలువు ఉన్నాయని,క్యాంపస్ రిక్రూట్‌మెంట్లో నెగ్గితే ఉజ్వల కెరీర్‌కు తొలి అడుగు అని అన్నారు.విద్యార్థులు మంచి పర్సంటేజీ సొంతం చేసుకుంటే మెరుగైన ప్యాకేజీ గ్యారెంటీ అని,ఏటా లక్షల మంది బీటెక్ వైపు అడుగులు వేయడానికి కారణాలివేనన్నారు.నూతన టెక్నాలజీలపై అరుదైన జ్ఞానాన్ని పెంపొందిచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాచమల్లుకు ఎన్నికలలో సహకరించను

### 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ : గత రెండు రోజుల క్రితం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి, మైనారిటీ నాయకులు 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా తమ వాడే అని చెప్పటం తనకు నచ్చలేదని స్థానిక మునిసిపల్ కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఖండించారు. ఈ ఎన్నికలలో రాచమల్లుకు సహకరించేదే లేదని అధిష్టానంతో తేల్చి చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే రాచమల్లు దగ్గర ఉన్నంతకాలం ఇర్ఫాన్ తమ వాడే అని ఏ నాడు రాచమల్లు ఎందుకు అనలేదు చెప్పాలని ప్రశ్నిస్తూ? ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మా వాడే అని చెబుతున్న రాచమల్లు ఏ రోజైనా ఆయనకు తగిన స్థానం గౌరవం, గుర్తింపు కల్పించారా అని ప్రశ్నించాడు. రాజకీయాలనుండైనా తప్పుకుంటాను కానీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లుకు సహకరించేది లేదని తేల్చి చెప్పాడు ఇర్ఫాన్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ఆయన వర్గీయులు ప్రొద్దుటూరు టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి వయసు గురించి అవహేళనగా మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని, ఈ వయసులో కూడా వరదకు టిడిపి అధిష్టానం టికెట్ ఇచ్చిందంటే వరద గొప్పతనం ఏంటో టీడీపీ పార్టీకి తెలుసునని, రానున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్థి వరదను ప్రొద్దుటూరు ప్రజలు కోరుకుంటున్నారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలో బంధుమిత్రులతో, నాయకులతో, అభిమానులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని తన వైఖరిని వెల్లడించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## 400 లీటర్లు సారాయి ఊట ధ్వంసం



సుండుపల్లి, మేజర్‌న్యూస్ : సుండుపల్లి మండలం బాగంపల్లి గ్రామ పంచాయతీ కుప్పగుట్ట గ్రామ పరిధిలో 400 లీటర్ల సారాయి ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్సై ఎస్‌కేయం హుస్సేన్ తెలిపారు. అక్రమంగా సారాయి బట్టీలను ఏర్పాటు చేస్తే సహించేది లేదని, అలా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని, మత్తు పానీయాలు మానవ జీవితాన్ని నాశనం చేస్తాయని, సారాయిని తయారు చేస్తే ఉపేక్షించేది లేదని, అలా చేసిన వారిపైన కేసులను నమోదు చేస్తామని ఎస్సై ఎస్.కె ఎం హుస్సేన్ హెచ్చరించారు. వీరివెంట హెడ్‌కానిస్టేబుల్ బీడీ నాయక్, కాని స్టేబుల్ బివిఎన్ రాజు, మోహన్,పోలీస్ సిబ్బంది, హెూంగార్డులు పాల్గొన్నారు.

## హోటల్ వద్ద అక్షింతలు వేశారని కర్రలతో మూకుమ్మడిగా దాడి



మదనపల్లి క్రైమ్, మేజర్‌న్యూస్ : మదనపల్లి మండలం బసినికొండ బైపాస్ రోడ్డులోని నిమ్మనపల్లె సర్కిల్ వద్ద మంగళవారం సాయంత్రం రెండు వర్గాలు పరస్పర దాడులు చేసుకున్నారు. ఈ దాడుల్లో ఓ వర్గానికి చెందిన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. బాధితులు తాలూకా పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పై వివరాలు.. బసినికొండ నిమ్మనపల్లి రోడ్డు లోని ముంబై టు చెన్నై జాతీయ రహదారి సర్కిల్ వద్ద స్థానికంగా ఉండే జనార్ధన్ శ్రీనివాసులు తేజ హెూటల్ నడుపుతున్నారు. అదే హెూటల్ కు పక్కనే హర్ష హెూటల్ ను బాలకృష్ణ నడుపుతున్నాడు. తేజ హెూటల్ ముందు రోజు అక్షింతలు పడుతున్నాయని హెూటల్ నిర్వాహకులు దూషిస్తుండడంతో ఆగ్రహించిన బాలకృష్ణ మరికొంతమంది కర్రలతో శ్రీనివాసులు, జనార్ధన రెడ్డిలపై కర్రలతో మూకుమ్మడిగా దాడి చేసి చితకబాదారు. దాడిని స్థానికులు అడ్డుకున్న రెచ్చిపోయి కొట్టుకోవడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. ఘటనపై తాలూక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐఎన్ శేఖర్ తెలిపారు.

## నారా హమారా..టీడీపీ హమారా

### మైదుకూరు పట్టణ టిడిపి ప్రధానకార్యదర్శి రాకెట్ రఫీ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ మాట్లాడుతూ మన ఆంధ్రప్రదేశ్లోని ప్రతి ఒక్క ముస్లిం మైనార్టీ సహెూదరులు గుర్తుపెట్టుకోవాల్సిన ముఖ్య విషయం ఏమిటంటే ఆంధ్రప్రదేశ్లో ఉర్దూను రెండవ అధికార భాషగా ప్రకటించిన మొట్టమొదటి సీఎం చంద్రబాబు నాయుడు అదే విధంగా 1990 దశకంలోనే ముస్లింలకు మసీదుల మరమ్మత్తు కోసం మొట్టమొదటిసారిగా నిధులు కేటాయించిన సీఎం చంద్రబాబు నాయుడు ఇవి ఆయన మైనార్టీలకు చూపించిన ఉదార భావాలుకావున దీనిని ప్రతి ఒక్క మన ముస్లిం సోదరులు,సోదరీమణులు 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసే ముందు దీనిని గుర్తుపెట్టుకుని మనకు ఎల్ల వేళలా సహాయ సహకారాలు అందించిమనకు ఎల్లప్పుడూ అండగా టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి అలాగే మైదుకూరు నియోజక వర్గంలోని ముస్లిల్లా ఎదుగుదలకు ఉర్దూ జూనియర్ కాలేజిని తీసుకోని వచ్చి, ఎన్నో మైదుకూరు నియోజకవర్గ ముస్లిం సోదర,సోదరిమణుల కళ నెరవేర్చిన బడుగు బలహీన ముస్లిలా పక్షపతి మన మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన పుట్టా సుధాకర్ యాదవ్ గారికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయాసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఒక ముస్లిం సమాజానికి చెందిన వ్యక్తిగా ప్రార్థిస్తున్నాను. అని మైదుకూరు పట్టిన టిడిపి ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ తెలపడం జరిగింది.

## కన్నుల పండువగా శ్రీవేంకేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన



గాలివీడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని గాలి వీడు పెద్దూరు బ్రాహ్మణ వీధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంకు వచ్చిన ప్రముఖులకు, దాతలకు, గ్రామస్తులకు ఉస్తవ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో ఉదయం నుంచే ఆలయంలో గణపతి పూజ, ప్రత్యేక హెూమం, పూజలు నిర్వహించారు. వేదపండితుల వేద మంత్రోచ్చరణల నడుమ ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టింపచేశారు. శ్రీదేవీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టించిన తరువాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేయడం శుభసూచకం. మండలములోని, గ్రామంలోని రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో వుండాలని ఆలయ ఉస్తవ కమిటి ,గ్రామస్థులు, దాతలు కోరుకున్నారు. హిందూ ధర్మాన్ని కాపాడాలి. ప్రతి ఒక్కరూ దైవం పట్ల భక్తిశ్రద్ధలతో ఉండాలని ఈ సందర్భంగా కోరారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం ప్రాణప్రతిష్ఠ, కళ్యాణోత్సవం అనంతరం మధ్యాహ్నం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులతో కోలాటాలు, బృందావనం,వివిధ దేవతామూర్తుల వేషధారణలతో గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## భార్య హత్య కేసులో భర్తకు రిమాండ్



లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ : కట్టుకున్న భార్యపై అనుమానం పెంచుకొని హత్య చేసిన కేసులో భర్తను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్టు లక్కిరెడ్డిపల్లి సిఐ జీవన్ గంగనాథ్ బాబు మంగళవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు మండలంలోని కుర్నూతల బొమ్మేపల్లి గ్రామానికి చెందిన బొమ్మేపల్లి యోగానంద రెడ్డి భార్యాభర్తలు తరచూ గొడవపడే వారిని భార్యపై అనుమానం పెంచుకొని ఆదివారం తెల్లవారుజామున చున్నీతో గొంతు బిగించి హత్య చేశాడని నిందితుడని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్టు సీఐ జీవన్ గంగనాథ్ బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై విష్ణువర్ధన్ కోర్ట్ కానిస్టేబుల్ గంగరాజు రాంప్రసాద్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దదండూరు గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు మండలం పెద్దదండ్లూరు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ,భార్య జ్యోతమ్మ, చెల్లెలు ప్రశాంతమ్మ ఈ సందర్భంగా సరస్వతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని చెప్పి యువతను మోసం చేశారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామంజల్ రెడ్డి , రమేష్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రామంజల్, రామకృష్ణా రెడ్డి, వరదరాజులు, రామకృష్ణ, రామ సుబ్బారెడ్డి, చంద్ర, శివనాథ్ రెడ్డి, బాబు, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్, తెలుగుదేశం పార్టీ జనసేన నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి

### ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి



మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్-ఎస్ విభాగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో భాగంగా భూమాయపల్లి గ్రామంలో రెండవ రోజు మొక్కలు నాటడం, పరిసరాలను శుభ్రం చేయటం వంటి కార్య క్రమాలను నిర్వహించారు. ఏన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఐఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పి వి కృష్ణా రెడ్డి స్పెషల్ క్యాంపు నిర్వహనలో భాగంగా రెండవ రోజున మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టారు. తదానంతరం గ్రామ ప్రజలకు మొక్కల వితరణ చేయడం జరిగింది. అలాగే మొక్కలు నాటడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ తమ గ్రామాన్ని శుభ్రంగా ఉంచటంతో పాటు నీడనిచ్చేటువంటి మొక్కలను ఎక్కువగా పెంచడం వల్ల భూతాపం తగ్గి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది అని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని భూతాపాన్ని తగ్గించి జీవకోటి మనుగడ సాగించడానికి చెట్లు నాటే కార్యక్రమాన్ని ఉద్యమస్ఫూర్తితో ముందుకు తీసుకెళ్దాం. పచ్చని పల్లెటూర్లను భావితరాలకు బహుమతిగా ఇద్దాం చెట్లే దేశ ప్రగతికి మెట్లు. పిల్లల ఆస్తులు అంతస్తులు ఇవ్వకుండా బ్రతుతారు కానీ ఆక్సిజన్ లేకుండా బ్రతకలేరని క్లిష్టమైన మహమ్మారి కరోనా పరిస్థితిలలో ఆక్సిజన్ లేక ఎంతోమంది దేశవ్యాప్తంగా ప్రాణాలు కోల్పోయారని వృక్షో రక్షిత రక్షితః చెట్లను కాపాడితే అవి మనల్ని కాపాడతాయని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు ప్రాణవాయువు ఇచ్చే చెట్లు నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని కుటుంబానికి సంతానం ఇంటింటికి మొక్కలు శోభాయ మానం అని ఇంటిలో ఏ శుభకార్యమైనా నీకోసం నీ కుటుంబం కోసం సమాజం కోసం మొక్కలు నాటాలని వర్షాలు కురవాలని పంటలు పండాలని మానవాళి భవిష్యత్తు పునాదులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి మొక్కలను నాటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ప్రోత్సహించి విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. అధ్యాపకులు సుబ్బరాయుడు నవనీశ్వర్ రెడ్డి కేశవ తదితర అధ్యాపకులు పాల్గొనీ మొక్కలు నాటారు. గ్రామ యువత జితేంద్ర నాని పవన్ లు పాల్గొని విద్యార్థులకు అవసరమైన సామాగ్రి పని ముట్లను అందించారు.

## విద్యార్థినిలు మిద్యా రూప, సయ్యద్ సానియాలకు కోటిరెడ్డి కళాశాలలో సన్మానం

కడప, మేజర్‌న్యూస్ : పార్లమెంటులో ప్రసంగించిన విద్యార్థినిలు మిద్యా రూప, సయ్యద్ సానియాలకు కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాలనందు కళాశాల స్టూడెంట్ యూనియన్, ఎన్ ఎస్ ఎస్ కళాశాల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ కె మణికంఠ చేతుల మీదగా ఘనంగా సన్మానించారణి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష తెలిపారు, ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర యూత్ ఆఫీసర్ కె మణికంఠ మాట్లాడుతూ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల నుండి మిద్దెరూప 2022 అక్టోబర్ 2న పార్లమెంటు సెంట్రల్ హాల్లో చాలా అద్భుతంగా ప్రసంగించిందని ఈ ప్రసంగాన్ని కళాశాలలోని ఇతర విద్యార్థులంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, అదేవిధంగా ఇదే కళాశాలకు చెందిన సయ్యద్ సానియా నేషనల్ యూత్ పార్లమెంట్ పోటీలలో జిల్లాస్థాయిలో మరియు రాష్ట్రస్థాయిలో విజయం సాధించి జాతీయస్థాయిలో 2024 మార్చి 5, 6వ తేదీలలో జరిగిన జాతీయ యువ పార్లమెంటు ఉత్సవంలో చాలా అద్భుతంగా ప్రసంగించి అందరి మన్నలను పొందిందని, వీరిద్దరి యొక్క విజయాలను, ప్రసంగాలను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో జరగబోయే పోటీలలో పాల్గొని జిల్లా రాష్ట్ర స్థాయిలో గెలుపొందడమే కాకుండా జాతీయ స్థాయిలో కూడా విజయాలను సాధించాలని కళాశాలకు తల్లిదండ్రులకు జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని తెలిపారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష మాట్లాడుతూ మా కళాశాలలో చదివిన విద్యార్థినిలు మిద్దె రూప సయ్యద్ సానియాలు పట్టుదలతో ఎంతో కృషిచేసి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో విజయం సాధించి జాతీయస్థాయి యూత్ పార్లమెంటులో పాల్గొని పార్లమెంటు సెంట్రల్ హాల్లో సింహంలాగా గర్జించారని వారి అద్భుతమైన ప్రసంగము భారతదేశ యువతకు ఎంతో స్ఫూర్తిని ఇస్తుందని, తమ కళాశాలలో రూపా సానియా లాంటి ఆణిముత్యాలు మరెందరో ఉన్నారని వారందరూ కూడా భవిష్యత్తులో మంచి విజయాలను సాధిస్తారని ఆశాభావం వ్యక్తం పేర్కొన్నారు, రూప మరియు సానియ ఇద్దరూ కూడా ఇప్పుడు సాధించిన విజయముతో పొంగిపోకుండా ముందు ముందు పోటీ పరీక్షలకు సన్నద్ధమయి



విజయం సాధించాలని ఆకాంక్షించారు, సన్మాన గ్రహీతలైన మిద్దరూప, సయ్యద్ సాన్యాలు మాట్లాడుతూ తాము జాతీయస్థాయిలో విజయం సాధించడానికి తమ తల్లిదండ్రులు యొక్క కృషి, కళాశాల యొక్క కృషి, నెహ్రూ యువ కేంద్రం యొక్క కృషి అమోఘమైనదని వారందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు, స్టూడెంట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి దేవి మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర అధికారి అయిన కే మణికంఠ కడప జిల్లా యొక్క యువతను జాతీయస్థాయిలో విజయం సాధించడానికి చేసిన కృషి చాలా విలువైనదని, విద్యార్థులను ముఖ్యంగా యువతను పోటీ ప్రపంచంలో విజయం సాధించ డానికి మణికంఠ యువతలో అనునిత్యం స్ఫూర్తిని నింపుతూ, ఎంతో ప్రోత్సాహాన్ని సహాయ సహకారాలను అందిస్తున్నారని అలాంటి గొప్ప వ్యక్తి నెహ్రూ యువ కేంద్ర యొక్క యువ ఆఫీసర్ గా కడప జిల్లాలో పనిచేయడం నిజంగా కడప జిల్లా మరియు నెహ్రూ యువ కేంద్రం యొక్క అదృష్టమన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.సి దేవి, డాక్టర్ గురు మోహన్ రెడ్డి, డాక్టర్ కె.వి కృష్ణవేణి, కె.వి రమణ, సుబ్బారెడ్డి, శాలిని, రవి శేఖర్, నాగవేణి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## దళితులపై వీఆర్వో సుధాకర్ దాష్టీకం



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ మునిసిపాలిటీ పరిధిలోని జ్యోతి బసు కాలనీ లొ సుమారు 16 సంవత్సరముల నుండి మునిసిపాలిటీ డోర్ నంబర్ కలిగి శాశ్వత నివాసముంటున్న దళితులు, నిరుపేద కుటుంబాలపై బద్వేల్ మండలం పుట్టాయపల్లి గ్రామ రెవెన్యూ అధికారి దారుణానికి ఒడిగట్టాడు. దళితులు నిరుపేద కుటుంబాలు నిర్మించుకున్న గృహాలను జెసిబి సహాయముతో కుల్చేయడం జరిగింది. విషయములోకి వెళితే ఒక సంవత్సరము క్రితం ఇదే రెవెన్యూ అధికారి సుధాకర్ జ్యోతిబసు కాలనీలో నకిలీ పట్టాలు సృష్టించి యధేచ్చగా ఒక్కొక్క పట్టాను మూడు నుండి నాలుగు లక్షల రూపాయలు కి అమ్ముతూ రియల్టర్ గా చేయడము సాగింది. ఈ పనిని అడ్డుకున్న జ్యోతిబసు కాలనీలో నివాసముంటున్న దళితులు, నిరుపేద ప్రజలు అడ్డుకున్నారని వారిపై కక్ష పెంచుకొని ఈ దారుణానికి ఒడిగట్టాడు. అంతే కాకుండా ఇదే రెవెన్యూ అధికారి సుధాకర్ నీ బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆకుల వెంకట రమణ గారు బద్వేల్ ప్రాంతం లొ నకిలీ పట్టాలు సృష్టించిన మూటను సంవత్సరము క్రితం పట్టుకొని కేసు పెట్టడం జరిగింది. ఈ నకిలీ పట్టాలు సృష్టించిన ముఠాలో ఈ వీఆర్వో సుధాకర్ కూడా ఉండడం జరిగింది. ఈ విధమైన దారుణాలకు వొడికడుతున్న వీఆర్వో సుధాకర్ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జ్యోతిబసు కాలనీలో నివాసముంటున్న దళితులు నిరుపేద మహిళలు కోరుకుంటున్నారు.

## టీడీపీని గెలిపించాలి మండిపల్లి హరిత రెడ్డి, శ్రీలత రెడ్డి, విద్యా రెడ్డి ప్రచారం



చిన్నమండెం, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలోని చిన్నమండెం మండలం దిగువగొట్టి వీడు గ్రామంలో, కస్పా,జంగంపల్లి,కొత్తపల్లి, హరిజనవాడ, రామాపురం, ముండ్లవారిపల్లె,గుట్టకింద పల్లె, దిన్నెమీద పల్లె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీలా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి హరిత రెడ్డి గారు మరియు ఆయన అక్కగారు శ్రీలత రెడ్డి,విద్యా రెడ్డి గారికీ ప్రతి పల్లెలో పూలదండలు బాణాసంచాలతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆమె ఇంటింటికి తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి,మాజీ ఎంపీటీసీ ప్రతాప్ నాయుడు మాజీ ఎంపీటీసీ నాగేశ్వర,దేవ గోపాల్ నాయుడు,మద్దిరాల అనిల్ కుమార్,బొజ్జ రమణ, బొజ్జ చిన్న,నాగేంద్ర నాయుడు, రామలక్ష్మణ,హనుమంతు నాయుడు,వేణు, అశోక్, సిద్దయ్య, మహేశ్వర, బీసీ నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలి




వీరబల్లి, మేజర్‌న్యూస్ : వీరబల్లి మండలం ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది చాలా ముఖ్యమైనదనీ ,అవినీతి పాలనను అంత మోదించడానికి సరైన ప్రజా ప్రతినిధులు ఎన్నుకోవడానికి భారత రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధమే ఓటు హక్కుఅని ,అలాంటి ఓటు హక్కును ప్రతి భారతీయ పౌరుడు వినియోగించుకోవాలని మండల తాహసిల్దార్ ,ఎంపీడీవో, ఎస్సై కోరారు. స్వేచ్ఛ వాతావరణంలో ఎన్నికలు జరిపే దానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని,కాబట్టి ప్రతి ఓటు హక్కు కలిగిన పౌరుడు విచక్షణా జ్ఞానముతో ఆలోచించి ఎవరైతే ప్రజలకు సేవ చేయడానికి సరైన వ్యక్తి అని భావిస్తారో ప్రజాస్వామ్య మనుగడకు మీరు ఎన్నుకున్నటువంటి ప్రజాప్రతినిధులే కారణమవుతారని, కాబట్టి నీతి నిజాయితీ ప్రజాసేవకు అంకితమైనటువంటి వ్యక్తులను మీ అపురూపమైన ఓటు హక్కును వేసి వేయించి, అలాంటి వ్యక్తులను శాసనసభకు పంపాలని వారు కోరారు. వీరబల్లి మండలంలో అనేక ప్రాంతాలలో ఓటు హక్కు విలువను తెలియజేస్తూ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈరోజు అంగనవాడి, డ్వాక్రా రెవెన్యూ పంచాయతీరాజ్ సిబ్బందితో కలిసి తాహసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు వచ్చి అక్కడ మానవహారం గా నిలబడి ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, ఐసిడిఎస్ ఏపీఎం ఖాదరవల్లి, మండల అంగన్వాడీ టీచర్స్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ర్లు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

### సీఐ చాంద్ బాషా

వేంపల్లె, మేజర్‌న్యూస్: అక్రమ మద్యం పట్టుబడినట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా వెల్లడించారు. మంగళవారం రాబడిన సమాచారం మేరకు సిఐతో పాటు ఎస్సై ప్రవీణ్ కుమార్, సిబ్బందితో కలిసి అక్రమ మద్యంపై దాడులు నిర్వహించారు. పట్టణ శివారులోని హనుమాన్ జంక్షన్ వద్ద 40 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. రాజారెడ్డినగర్ ప్రాంతానికి చెందిన చిట్టివేలు ఆనందరావును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సిఐ మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే అక్రమ మద్యం, జూదం, మట్కా పై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్

నిమ్మనపల్లె, మేజర్‌న్యూస్: పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. నిమ్మనపల్లె ఎస్ఐ లోకేష్ రెడ్డి మాట్లాడుతూ. మండలంలోని గుడిపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి పేకాట స్థావరంపై దాడులు జరిపి నలుగురిని పట్టుకొని రూ. 4,050 నగదు సీజ్ అరెస్టు చేశామని తెలిపారు



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్.ఐ

నిమ్మనపల్లె, మేజర్ న్యూస్: నిమ్మనపల్లి మండలంలోని అగ్రహారం, సామకోటవారిపల్లి, వెంగంవారిపల్లి, బాలేపల్లి, మండ్యంవారిపల్లి గ్రామాల్లో ఎస్ఐ లోకేష్ రెడ్డి మంగళవారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎస్సై మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మకమైన గ్రామాలను గుర్తించడానికి రూట్ మ్యాప్, పోలింగ్ కేంద్రాలను పరిశీలించామన్నారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూస్తామని తెలిపారు.




## ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు. మేజర్‌న్యూస్: స్థానిక రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సతీమణి రాచమల్లు రమాదేవి కి ఘన స్వాగతం పలికిన కౌన్సిలర్ పళ్ళ రమాదేవి , పళ్ళ సురేష్, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు. ఆదరణ చూపించిన 38 వ వార్డు ప్రజలు, ప్రతి గడపలో అందించిన జగనన్న సంక్షేమ పథకాలపై వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే రాచమల్లును మరొకమారు ఎమ్మెల్యేగా,ఎంపీగా అవినాష్ రెడ్డికి, సీఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అవకాశం కల్పించాలని ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.